**Press Note**
**29.08.2026**

# Old City Metro Rail Corridor Expansion Works Accelerated;

# HMRL Additional MD Mr. B.Ajith Reddy Conducts Field Inspection

Mr. B. Ajith Reddy, Additional Managing Director of Hyderabad Metro Rail Limited and Hyderabad Airport Metro Limited, has directed officials from all relevant government departments to expedite their work regarding the Old City Metro Rail expansion. Today (Saturday), he conducted a field inspection of the road widening works along the Metro Rail corridor in the Old City. Accompanied by Metro Rail Chief Engineer Mr. S. Bhaskar Reddy, he personally inspected the road widening operations spanning 7.5 kilometres from Darulshifa to Chandrayangutta. He inquired about the status of property acquisitions, noting that 833 out of the 888 affected properties along this route have already been acquired. He also discussed with officials the measures being taken to expand the Metro Rail route alongside the remaining 55 properties, which include heritage structures and ancient buildings. Furthermore, Mr. Ajith Reddy instructed that the work of safely relocating utilities—such as power lines, poles, and water pipelines—be accelerated to ensure they do not obstruct the project.

He urged officials to earnestly implement the Honourable Chief Minister's directives to expedite the Old City Metro works and ensure enhanced transport convenience for local residents. The Additional MD directed officials to expedite the removal of affected assets where land acquisition has been completed. The Additional MD noted that locals are expressing happiness regarding the Old City Metro works and are extending their cooperation. Mr. Ajith Reddy advised all government departments involved in the corridor's Metro works to coordinate effectively and strive to secure the Right of Way (RoW) quickly. He commended the revenue officials for their significant efforts in land acquisition amidst various challenges.

The field visit was attended by Metro Rail Special Project Manager Mr. C. Vinod Kumar, Executive Engineer Mr. K. Shyam Mohan Reddy, Deputy CE Mr. T. Ramachandran, Project Manager Mr. K. Narasinga Rao, Land Acquisition DGM Mr. V. Praveen Kumar, GHMC Zonal Commissioner Mr. K. Satyanarayana, as well as officials from Metro Water Works and HMRL. Spl Dy. Collector (LA) Smt. K.Swarnalatha and Tahasildars involved in Land Acquisition also participated in the inspection.

---0---

**పత్రికా ప్రకటన**

**29.08.2026**

## పాతనగరం మెట్రో రైల్ విస్తరణ పనులు మరింత వేగవంతం

## ఓల్డ్ సిటీ మెట్రో కారిడార్ లో క్షేత్ర పరిశీలన చేసిన హెచ్ఎంఆర్ఎల్ అదనపు ఎండీ శ్రీ అజిత్ రెడ్డి

హైదరాబాద్ పాతనగరం మెట్రో రైల్ విస్తరణకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు తమ పనులను వేగవంతం చేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్, హైదరాబాద్ ఎయిర్పోర్ట్ మెట్రో లిమిటెడ్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. అజిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ రోజు (శనివారం) ఆయన ఓల్డ్ సిటీ లోని మెట్రో రైల్ కారిడార్ రోడ్ విస్తరణ పనుల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దారుష్షిఫా నుండి చాంద్రాయణ గుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను మెట్రో రైల్ చీఫ్ ఇంజినీర్ శ్రీ ఎస్.భాస్కర్ రెడ్డి తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ మార్గంలో ప్రభావిత ఆస్తులు మొత్తం 888 కి గాను, ఇప్పటికే స్వాధీనం చేసుకున్న 833 ఆస్తులను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన 55 ఆస్తులలో ఉన్న వారసత్వ కట్టడాలు, పురాతన భవనాలు వెంబడి మెట్రో రైల్ మార్గం విస్తరణకు చేపడుతున్న చర్యలను కూడా ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు.

ఈ కారిడార్ లో ఉన్న విద్యుత్ తీగలు, స్తంభాలు, వాటర్ వర్క్స్ కి సంబంధించిన పైప్ లు, తదితర యుటిలిటీలు అడ్డంకిగా మారకుండా వాటిని సురక్షితంగా తరలించే పనుల ఇంకా వేగవంతం చేయాలనీ అదనపు ఎండీ శ్రీ అజిత్ రెడ్డి తెలిపారు. భూసేకరణ పూర్తి అయిన ప్రభావిత ఆస్తుల తొలగింపు త్వరిత గతిన పూర్తి చేయాలనీ అదనపు ఎండీ అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు పాతనగరం మెట్రో పనులను త్వరితగతిన పూర్తి చేసి స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మరింత సౌలభ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఓల్డ్ సిటీ మెట్రో పనుల పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారని అదనపు ఎండీ అన్నారు. ఈ కారిడార్ లోని జరిగే మెట్రో పనులతో సంబంధం ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి త్వరిత గతిన రైట్ అఫ్ వే (ఆర్ఓడబ్ల్యూ) వచ్చేలా కృషి చేయాలని శ్రీ అజిత్ రెడ్డి సూచించారు. అనేక సవాళ్ల మధ్య భూసేకరణకు విశేష కృషి చేసిన రెవెన్యూ అధికారులను ఆయన అభినందించారు.

క్షేత్ర పర్యటనలో మెట్రో రైల్ స్పెషల్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ సి.వినోద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ కే.శ్యామ్ మోహన్ రెడ్డి, డిప్యూటీ సీఈ శ్రీ టి.రామచంద్రన్, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ కే.నరసింగ రావు, భూసేకరణ డీజీఎం శ్రీ వి.ప్రవీణ్ కుమార్, జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీ కే.సత్యనారాయణ, మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు, హెచ్ఎంఆర్ఎల్ అధికారులు పాల్గొన్నారు.

---0---




HYDERABAD AIRPOT ME
LIMITED
INDEX
Chandrayangutta >>


GULZAR
SWEETS
Charminar
TAILORS